RNI NO: APTEL/25/A0108

# మహి న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. | సంపుటి : 02 | సంచిక : 166, | ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, | పేజీలు : 8 | వెల రూ. 2 | గురువారం -17 - సెప్టెంబర్ - 2026

3ublished From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana

విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898

## లొంగేది లేదు.. సుప్రీం లీడర్ బతికే ఉన్నారు

- అమెరికా, ఇజ్రాయెల్ ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తేల్చిచెప్పారు.
- అదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ బతికే ఉన్నారని, ఆయన తన విధులను కొనసాగిస్తున్నారని సంచలన ప్రకటన చేశారు.



అమెరికా, ఇజ్రాయెల్ ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తేల్చిచెప్పారు. అదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ బతికే ఉన్నారని, మిగతా 2లో

## రూ. 12,300 కోట్ల సీఎం విజయ్ డీల్ : 9 వేల ఉద్యోగాలు

- తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ బ్రిటన్ పర్యటన: రూ. 12,300 కోట్ల పెట్టుబడులు
- తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) పర్యటనలో భాగంగా నాలుగు కీలక పెట్టుబడి ఒప్పందాలపై సంతకం చేశారు.




చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) పర్యటనలో భాగంగా నాలుగు కీలక పెట్టుబడి ఒప్పందాలపై సంతకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సమాచారం ప్రకారం, ఈ ఒప్పందాల విలువ దాదాపు మిగతా 2లో

### చిన్న శ్రీను రాకతో ఉత్తరాంధ్రలో

## టీడీపీ మరింత బలపడింది



- ఇటీవల టీడీపీలో చేరిన బొత్స మేనల్లుడు చిన్న శ్రీను
- మంత్రి కొండపల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీను
- స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానన్న శ్రీను
- వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) చేరికతో ఉత్తరాంధ్ర జిల్లాలో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరిందని ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) చేరికతో ఉత్తరాంధ్ర జిల్లాలో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరిందని ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. కొండపల్లిని మజ్జి శ్రీనివాసరావు ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గంటేడ శ్రీదేవి, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు సాదర స్వాగతం పలికారు. మిగతా 2లో

### ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్‌తో సీఎం రేవంత్ భేటీ..

## మూసీపై కీలక చర్చలు

- అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
- మంగళవారం తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎతో సీఎం సమావేశమయ్యారు.
- 'మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగా ఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది.
- అగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే మా శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నాం.
- అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది' అని తెలిపారు.
- మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారు.
- మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

**మూసీ నది పునరుజ్జీవం కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం**



అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. 'మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగా ఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. అగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే మా శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నాం. అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది' అని తెలిపారు. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని సీఎం అన్నారు. ప్రస్తుతం ఉన్న మిగతా 2లో

## 22ఏ భూముల సమస్య తీవ్ర రూపం దాల్చింది



- లక్షలాది మంది ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బంది పడుతున్నారన్న రఘునందన్ రావు
- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి సమాధానం దాటవేశారని విమర్శ
- కాంగ్రెస్ ప్రభుత్వం బురద చల్లే రాజకీయాలు చేస్తోందని మండిపాటు

తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్య తీవ్ర రూపం దాల్చిందని, దీనివల్ల లక్షలాది మంది సామాన్య ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మిగతా 2లో

### డీఎస్సీ అక్రమాలపై చంద్రబాబుకు

## వైఎస్ జగన్ మరోసారి ప్రశ్నలు

**దేశ భవిష్యత్తును నిర్మించేది ఇంజనీర్లే: వైఎస్ జగన్**

- ఇంజనీర్స్ డే సందర్భంగా ఇంజనీర్లందరికీ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.
- ఇంజనీరింగ్ అంటే కేవలం భవనాలు, రహదారులు, వంతెనలు నిర్మించడం మాత్రమే కాదని.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ దేశ భవిష్యత్తును నిర్మించడమని అన్నారాయన.



ఇంజనీర్స్ డే సందర్భంగా ఇంజనీర్లందరికీ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంజనీరింగ్ అంటే కేవలం భవనాలు, రహదారులు, మిగతా 2లో

### నా పీఆర్‌ఓ, పీఏపై 15 మంది గూండాలు దాడి చేశారు



కాంగ్రెస్ కార్యకర్తల కంటే ఎక్కువ చేస్తున్నారు.. పోలీసులపై కేటీఆర్ ఫైర్

సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ముసుగులు ధరించిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారన్న కేటీఆర్

పీఎస్ బయట, లోపల ఉన్న సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని డిమాండ్

హైదరాబాద్ లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తన పీఆర్ఓ మహేశ్ మాణిక్య, పీఏ మహేందర్ రెడ్డిపై మిగతా 2లో

### ఈ అద్భుత విజయం ఆంధ్రప్రదేశ్ క్రీడా ఖ్యాతిని

## ప్రపంచస్థాయికి తీసుకెళ్లింది

**దేశ కీర్తిని మరింత పెంచాలి**

- జర్మనీ నుంచి స్విట్జర్లాండ్ వరకూ విస్తరించిన బోడెన్సీ సరస్సులో ఏకంగా 12 కిలోమీటర్ల దూరాన్ని వెట్‌సూట్ లేకుండా ఈదుతూ ప్రపంచ రికార్డు సృష్టించారు.
- ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన పారా స్విమ్మర్‌గా అనితర సాధ్యమైన రికార్డును నమోదు చేసిన గణేష్ మాస్టర్‌కు ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు.



పారా స్విమ్మింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బలగ గణేష్ మాస్టర్ అరుదైన ఘనత సాధించారు. జర్మనీ నుంచి స్విట్జర్లాండ్ వరకూ విస్తరించిన బోడెన్సీ సరస్సులో ఏకంగా 12 కిలోమీటర్ల దూరాన్ని వెట్‌సూట్ లేకుండా ఈదుతూ ప్రపంచ రికార్డు సృష్టించారు. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన పారా స్విమ్మర్‌గా అనితర సాధ్యమైన రికార్డును నమోదు చేసిన గణేష్ మాస్టర్‌కు మిగతా 2లో

### దేశ నిర్మాణంలో ఆయన సేవలు చిరస్మరణీయం



- సర్ ఎం. విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఘన నివాళి
- విశ్వేశ్వరయ్య జీవితం స్ఫూర్తిదాయకం
- ఇంజినీర్ల సేవలు దేశ ప్రగతికి కీలకం
- మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్

భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి మిగతా 2లో

- ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై చంద్రబాబు సీరియస్
- నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో సర్కార్ కీలక నిర్ణయం
- రాజకీయ ప్రయోజనాల కోసమేనని ప్రభుత్వ నిర్ధారణ
- జీవో నెం.9 నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని వెల్లడి
- రాజకీయ కుట్రల్లో భాగస్వాములను చేస్తే సహించేది లేదని స్పష్టీకరణ
- పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.
- ప్రభుత్వంపై బురదజల్లే లక్ష్యంతో విద్యార్థులను ఆందోళనలకు ఉసిగొల్పుతున్నారని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది.

### ప్రభుత్వంపై బురద జల్లేందుకు

## అభ్యర్థులను రెచ్చగొడుతున్నాయి

**జీవో నెం.9 మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**



పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వంపై బురదజల్లే లక్ష్యంతో విద్యార్థులను ఆందోళనలకు ఉసిగొల్పుతున్నారని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ మేరకు నిబంధనలకు మిగతా 2లో

## మాజీ మంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం



- ఏపీ రాజకీయాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మాజీ మంత్రి ఆళ్ల నాని(57) గుండెపోటుతో మంగళవారం విశాఖ నివాసంలో కన్నుమూశారు.
- ఏలూరు నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా నెగ్గిన ఆయన.. వైఎస్సార్‌సీపీ హయాంలో వైద్యారోగ్య శాఖ మంత్రిగా పని చేసిన సంగతి తెలిసిందే.

ఏపీ రాజకీయాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మాజీ మంత్రి ఆళ్ల నాని(57) గుండెపోటుతో మంగళవారం మిగతా 2లో

## 17న కొల్లిపరలో ఒక నెల - ఒక నియోజకవర్గం
# నాలుగు సందర్శనలు కార్యక్రమం

గుంటూరు, మహి న్యూస్ సెప్టెంబర్ 16 : ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమాన్ని గురువారం కొల్లిపరలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల వేశారు. కొల్లిపరలో జగన్నాథ స్వామి ఆలయం ఎదురుగా గురువారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభం అవుతుందని చెప్పారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి మరియు స్థానిక శాసన సభ్యులు నాదెండ్ల మనోహర్, జిల్లా అధికారులు, నియోజకవర్గంలోని మండల అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రజా ప్రతినిధులు, అధికారులకు అందజేయవచ్చని జిల్లా కలెక్టర్ వివరించారు.

## భూ సమీకరణను విజయవంతం చేసిన
# చరిత్ర అమరావతి రైతులదే



గుంటూరు, మహి న్యూస్ సెప్టెంబర్ 16 : భూ సమీకరణ విధానాన్ని విజయవంతం చేసిన చరిత్ర అమరావతి రైతులదేనని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ అన్నారు. అమరావతి రెండో విడత భూ సమీకరణలో భాగంగా తుళ్ళూరు మండలం హరిశ్చంద్రాపురం గ్రామంలో భూసమీకరణపై బుధవారం జరిగిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమరావతిని ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక నగరంగా తీర్చిదిద్దుటకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఇందుకుగాను రెండో విడత భూ సమీకరణకు ప్రభుత్వం నిర్ణయించిన సంగతి అందరికీ తెలిసిందేనని చెప్పారు. భూ సమీకరణకు అందరూ సహకరించాలని కోరారు. అమరావతి పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉంటుందన్నారు. రైతులు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారని హితవు పలికారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ వంటి అత్యాధునిక ప్రాజెక్టులు నెలకొల్పడం జరుగుతున్న విషయం తెలిసిందేనన్నారు. "అందరం కలిసి రాజధానిని అభివృద్ధి చేసుకుందామని" ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపును గుర్తు చేశారు. రైతులు భూ సమీకరణకు భూములను అందిస్తే వెంటనే పనులను చేపట్టకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.డి.ఏ అదనపు కమిషనర్ ఏ.భార్గవ్ తేజ, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, తహసిల్దార్ హరిబాబు, సి.ఆర్.డి.ఏ భూసమీకరణ డిప్యూటీ కలెక్టర్, స్థానిక అధికారులు, అనధికారులు, రైతులు పాల్గొన్నారు.



# 18న జిల్లా స్థాయి బ్యాంకర్ ల సమావేశం

గుంటూరు, మహి న్యూస్ సెప్టెంబర్ 16 : జిల్లా స్థాయి బ్యాంకర్ ల సమావేశం ఈ నెల 18వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల వేశారు. బ్యాంకర్ ల సమావేశం 18వ తేదీ మధ్యాహ్నం 1.30 గంటల నుండి ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరుగుతుందని అన్నారు. కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ హాజరు కానున్నారని తెలిపారు. అనంతరం జిల్లా సమీక్షా కమిటీ (డి.ఆర్.సి) సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సంయుక్త తనిఖీలు
## సత్తెనపల్లి-పిడుగురాళ్ల, దాచేపల్లి హైవేపై బ్లాక్‌స్పాట్ల గుర్తింపు



సత్తెనపల్లి, మహి న్యూస్ సెప్టెంబర్ 16 ఎఫ్‌వ: రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సత్తెనపల్లి నుంచి పిడుగురాళ్ల, దాచేపల్లి వైపు వెళ్లే హైవేపై పోలీసులు, ఎంవీఐ, జాతీయ రహదారి అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ప్రమాదాలకు కారణమవుతున్న ప్రాంతాలను పరిశీలించి బ్లాక్‌స్పాట్లుగా గుర్తించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు, రహదారి భద్రతకు సంబంధించిన అంశాలను అధికారులు పరిశీలించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలు చేపట్టి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సంయుక్త తనిఖీల్లో రోడ్డు సేఫ్టీ సీఐ రమేష్, జి. సంజీవ్ కుమార్, సీహెచ్. రాంబాబు, సత్తెనపల్లి టౌన్ సీఐ హైమరావు, రాజుపాలెం ఎస్సై, జాతీయ రహదారి ప్రాధికార సంస్థ అధికారులు పాల్గొన్నారు.



# 25న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం




గుంటూరు, మహి న్యూస్ సెప్టెంబర్ 16 : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఈ నెల 25వ తేదీన నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై జిల్లా సమన్వయ సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. "జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం" లో బాగంగా జిల్లాలో గల 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల దాదాపు 4,62,714 మంది బాల బాలికలకు అంగన్వాడీ, ప్రభుత్వ , ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలలో చదివే విద్యార్ధిని విద్యార్ధులకు, విద్యా సంస్థల బయట ఉన్న వారికి, కౌమార బాల బాలికలకు నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రాలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ



మాత్రలు 1 సంవత్సరం నుండి 2 సంవత్సరాలు వయస్సు గల పిల్లలకు సగము మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలన్నారు. 2 నుండి 3 సంవత్సరాల వయసు గల పిల్లలకు పూర్తి మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలని, 3 నుండి 19 సంవత్సరాల వయసు గల వారికి పూర్తి మాత్రను చప్పరించేటట్లు చూడాలన్నారు. మధ్యాహ్నం భోజనం చేసిన అర గంట తరవాత మాత్రలను వేయాలని సూచించారు. విద్యాశాఖ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, ఇతర శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. నులి పురుగుల నివారణ వలన రక్త హీనత వంటి సమస్యలను అధిగమించుటకు అవకాశం ఉందని గ్రహించాలని సూచించారు. ప్రతీ ఒక్కరికి నిర్దేశిత మోతాదులో ఆల్బెండజోల్ మాత్రాలను అందించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి మాట్లాడుతూ మాత్రను చప్పరించడం వలన ఎటువంటి దుష్పరిణామాలు కలుగవని అన్నారు. 25వ తేదీన తీసుకొనని వారికి అక్టోబర్ 5వ తేదీన జరిగే మాప్ అప్ రౌండ్ కార్యక్రమంలో మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఎటువంటి అస్వస్థతకు గురైన సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి తగు చికిత్స పొందవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.పార్థసారథి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.జి.ప్రసూన, ఇంటర్మీడియట్ విద్యా శాఖ ప్రాంతీయ పర్యవేక్షక అధికారి జి.సునీత, వైద్య ఆరోగ్య శాఖ డి.పి.ఎం.ఓ డా. సుజాత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో పెద్ద ఎత్తున 'స్వచ్ఛతా హీ సేవా 2026'

గుంటూరు, మహి న్యూస్ సెప్టెంబర్ 16 : జిల్లాలో పెద్ద ఎత్తున 'స్వచ్ఛతా హీ సేవా 2026' కార్యక్రమాన్ని నిర్వహించుటకు సిద్ధమైనట్లు జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. స్వచ్ఛతా హీ సేవా 2026'పై రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో





'స్వచ్ఛతా హీ సేవా 2026' కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించుట జరుగుతుందన్నారు. ఈ ఏడాది ప్రచార కార్యక్రమం 'స్వచ్ఛతా మెయిన్ సహభాగ్, స్వచ్ఛ భారత్, విక్షిత్ భారత్' అనే నినాదంతో 'హోల్ ఆఫ్ సొసైటీ', 'హోల్ ఆఫ్ గవర్నమెంట్' విధానంలో పౌరులు, సంస్థలు, నాయకత్వాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చే విధంగా రూపొందించడం జరిగింది. దీని పట్ల ఈ కార్యాచరణ ప్రణాళికను రూపొందించామన్నారు. పరిశుభ్రత లక్ష్యం గల ప్రాంతాలలో మార్పు తీసుకురావడం, పరిశుభ్రమైన బహిరంగ ప్రదేశాలు, స్వచ్ఛ పాఠశాల -- యువత భాగస్వామ్యం, సఫాయి మిత్ర సురక్ష ఏవం సమ్మాన్ శిబిరాలు,

### స్వచ్ఛత కోసం జన భాగీదారి

స్వచ్ఛతా సే సమృద్ధి ప్రచారంలో భాగంగా జిల్లావ్యాప్తంగా మురికి, నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలను గుర్తించి నిర్ణీత గడువులోగా వాటిని పరిశుభ్రపరచడం, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వ్యర్థాల యాజమాన్యంపై అవగాహన కల్పించడం, పారిశుధ్య కార్మికులకు (సఫాయి మిత్రలకు) ఆరోగ్య పరీక్షలు, రక్షణ పరికరాలు, సంక్షేమ పథకాల అనుసంధానంతో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం, ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలు, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, గృహ కంపోస్టింగ్‌ను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, స్వచ్ఛతను నిత్యజీవనంలో ఒక భాగంగా మలచుకోవాలని కోరారు. ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ అక్టోబర్ 1వ తేదీన ఉదయం 8 గంటలకు దేశవ్యాప్తంగా 'ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్' పేరుతో సామూహిక శ్రమదానం నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌరులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలలు, యువజన సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్టోబర్ 2వ తేదీన 'స్వచ్ఛ భారత్ దివస్' సందర్భంగా గ్రామ పంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలు, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ నిబంధనలు--2026పై అవగాహన కల్పించడంతోపాటు 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటలన్నారు. ప్రచార కార్యక్రమానికి సంబంధించిన రోజువారీ కార్యకలాపాలను ప్రత్యేకంగా రూపొందించిన ఐటీ పోర్టల్ లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నెల రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్

## వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యమే లక్ష్యం

గుంటూరు మహి న్యూస్ సెప్టెంబర్ 16,: వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింతగా పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమన్వయంతో 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు అన్ని జిల్లాల్లో వివిధ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. కార్యక్రమాల్లో అన్ని శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, విద్యా సంస్థలు, ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు వాటికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు, ఇతర వివరాలను సేకరించి అధికారిక సమాచార మార్గాలు, మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించింది.

### ప్రధాన కార్యక్రమాలు

### ఆశీర్వాద్ కా దియా - సెప్టెంబర్ 17:

వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల కుటుంబాలతో సెప్టెంబర్ 17 సాయంత్రం వారి ఇళ్ల ముందు దీపాలు వెలిగించే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

### 'డ్రీమ్స్ ఆఫ్ ఇండియా' - విద్యార్థుల కార్యక్రమాలు:

పాఠశాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రధానమంత్రి సేవా రికార్డు, 'వికసిత్ భారత్' అంశాలపై చిత్రలేఖనం, ప్రసంగ పోటీలు నిర్వహించనున్నారు. విజేతలకు ముఖ్యమంత్రి సంతకం చేసిన ధ్రువపత్రాలు అందజేయనున్నారు.

### నమో సేవా గాథ:

సంక్షేమ పథకాలపై 25 నుంచి 30 నిమిషాల నిడివితో సంగీత, వీధి నాటకాలను పాఠశాలలు, కళాశాలలు, ప్రజా ప్రదేశాల్లో ప్రదర్శించనున్నారు.

### ఆంగన్ కా ఉత్సవ్:

సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడు రోజుల కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలను సన్మానించడం, పోషకాహారం, సంక్షేమ పథకాలపై తల్లులు, పిల్లలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టనున్నారు.

### సేవా మేరా యోగదాన్:

సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు పౌరులు తమకు నచ్చిన సేవా కార్యక్రమాన్ని ఎంచుకుని కనీసం 25 నిమిషాల పాటు సేవ చేయవచ్చు. దీనికి సంబంధించిన ఆధారాలను 'మై భారత్' పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి డిజిటల్ ధ్రువపత్రం పొందే అవకాశం కల్పించనున్నారు. అక్టోబర్ 2న రాష్ట్రవ్యాప్తంగా ఒక లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

### సేవా సేతు అభియాన్:

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మండల స్థాయిలో 'సేవా సేతు' శిబిరాలను నిర్వహించి అర్హులైన ప్రజలకు వివిధ ప్రభుత్వ పథకాలను ఒకే వేదిక ద్వారా అందుబాటులోకి తీసుకురానున్నారు.

### కహానీ బదలావ్ కీ:

ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొందిన ప్రజల విజయగాథలను సేకరించి, ఎంపిక చేసిన కథనాలను వీడియో రూపంలో రూపొందించి ప్రజలకు చేరువ చేయనున్నారు.

### వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర:

దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన అభివృద్ధి ప్రదేశాలను డిజిటల్ మాధ్యమాల ద్వారా పరిచయం చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు చర్యలు చేపట్టనున్నారు.

### రాష్ట్రీయ ఇన్నోవేషన్ ఛాలెంజ్:

యువత, నూతన సంస్థలు, ఆవిష్కర్తలను భాగస్వామ్యం చేస్తూ వినూత్న ఆలోచనలను ప్రోత్సహించే కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయ అధికారులుగా వ్యవహరిస్తూ కార్యక్రమాల సమన్వయం, సమయానుకూలంగా సమర్థవంతమైన అమలును పర్యవేక్షించనున్నారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం




గుంటూరు, మహి న్యూస్ సెప్టెంబర్ 16 : విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రవాణా శాఖ ఉప కమిషనర్ కె.సీతారామిరెడ్డి తెలిపారు. గుంటూరులో గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు. రోడ్డు సంకేతాలు, పాఠశాల, కళాశాల బస్సుల భద్రత., యాజమాన్యం, డ్రైవర్లు, విద్యార్థులు, పాదచారుల భద్రతపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన అవసరం అన్నారు. రహదారులపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్‌ను వినియోగించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపే విద్యార్థులు హెల్మెట్ ధరించడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ ఉపయోగించకపోవడం, ట్రిపుల్ రైడింగ్‌కు దూరంగా ఉండడం వంటి భద్రతా చర్యలను పాటించాలని కోరారు. రోడ్డుపై నడుస్తూ హెడ్‌ఫోన్లు, ఇయర్‌ఫోన్లు ఉపయోగించవద్దని విజ్ఞప్తి చేశారు. మైనర్ విద్యార్థులు వాహనాలు నడవకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులు తమ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాల రక్షణకు కూడా బాధ్యత వహించాలని, రోడ్డు భద్రతా నిబంధనలను చిన్ననాటి నుంచే అలవర్చుకోవాలని పేర్కొన్నారు. "రోడ్డు భద్రత మనందరి బాధ్యత -- జాగ్రత్తగా ప్రయాణిద్దాం, సురక్షితంగా ఇంటికి చేరుదాం" అనే సందేశాన్ని ప్రతి విద్యార్థి పాటించాలని కోరారు. రోడ్డు దాటే ముందు కుడి--ఎడమ వైపు చూసి, వాహనాలు లేవని నిర్ధారించుకోవాలని అన్నారు. బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు తొందరపడకుండా, వాహనం పూర్తిగా ఆగే వరకు వేచి ఉండాలని చెప్పారు. రోడ్డుపై పరుగెత్తడం, తోటి విద్యార్థులతో ఆటలాడడం చేయరాదని పేర్కొన్నారు. రాత్రి వేళలు లేదా తక్కువ వెలుతురు ఉన్న సమయంలో ప్రతిబింబించే దుస్తులు, ఉపకరణాలు ఉపయోగించడం మరింత శ్రేయస్కరం అన్నారు. ఇంటి నుంచి కుటుంబ సభ్యులు బయటకు వెళ్లి వచ్చే వరకు ఇతర సభ్యులు చూస్తుంటారని, ప్రమాదాలు వంటి సంఘటనలు జరిగితే ఆ కుటుంబానికి తీరని ఆవేదన మిగులుతుందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా 46 మంది కళాశాల బస్సు డ్రైవర్లకు డ్రైవర్ శిక్షణ రిఫ్రెషర్ కోర్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా అధికారి కె.శ్రీహరి, కళాశాల అధ్యాపకులు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.



# జిమ్‌కు భరోసా.. యోగ కేంద్రానికి కొనసాగింపు

## మంత్రి టీజీ భరత్ జోక్యంతో సమస్యకు పరిష్కార మార్గం
## జిమ్‌తోపాటు యోగ కేంద్రం కొనసాగించాలి.. అధికారులకు ఆదేశం
## క్రీడాకారుల వసతికి షాప్ భవనాలను వినియోగించాలని సూచన



కర్నూలు, సెప్టెంబర్ 16: (మహి న్యూస్): కర్నూలు నగరంలోని అవుట్‌డోర్ స్టేడియంలో వ్యాయామశాల మూసివేతతో తలెత్తిన సమస్యపై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ స్పందించారు. క్రీడాకారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జిమ్‌తోపాటు యోగ కేంద్రాన్ని కూడా కొనసాగించాలని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధికారులను ఆదేశించారు. ఇటీవల డీఎస్‌డీవో ఆదేశాలతో అవుట్‌డోర్ స్టేడియంలోని వ్యాయామశాలను మూసివేయడంతో క్రీడాకారులు, వ్యాయామ ప్రియులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి టీజీ భరత్ జిమ్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. జిమ్‌ను వినియోగిస్తున్న వారితో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు.

### జిమ్‌తోపాటు యోగ కేంద్రం



వ్యాయామంతోపాటు యోగ సాధన కూడా ప్రజలకు ఉపయోగకరమని పేర్కొన్న మంత్రి.. జిమ్‌తోపాటు యోగ కేంద్రాన్ని కూడా కొనసాగించాలని స్పష్టం చేశారు. ప్రజలు, క్రీడాకారులు వినియోగించే సదుపాయాలను ఆకస్మికంగా నిలిపివేయకుండా అవసరమైన నిర్వహణ చర్యలు చేపట్టాలని సూచించారు.

### క్రీడాకారులకు వసతి కల్పించాలి



స్టేడియంలో క్రీడాకారులకు మౌలిక సదుపాయాల కల్పనపై కూడా మంత్రి దృష్టి సారించారు. షాప్‌కు కేటాయించిన భవనాలను క్రీడాకారుల వసతి కోసం వినియోగించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి శిక్షణ కోసం వచ్చే క్రీడాకారులకు వసతి కల్పిస్తే స్టేడియం మరింత ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు.



### సమస్యలు నేరుగా చెప్పండి

జిమ్, క్రీడా సదుపాయాల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని మంత్రి క్రీడాకారులకు సూచించారు. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకుంటూ స్టేడియం అభివృద్ధి, క్రీడాకారుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే సమయంలో స్టేడియంలో అందుబాటులో ఉన్న క్రీడా సదుపాయాలు, జిమ్, యోగ కేంద్రం తదితర అంశాలపై వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని, నిర్ధారణ లేని సమాచారంతో తప్పుడు ప్రచారాలకు దూరంగా ఉండాలని సూచించారు. మంత్రి స్వయంగా జిమ్‌ను సందర్శించి క్రీడాకారులతో మాట్లాడటం, జిమ్‌తోపాటు యోగ కేంద్రాన్ని కొనసాగించాలని అధికారులకు ఆదేశించడం ప్రాధాన్యత సంతరించుకుంది. కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్. రంగా రవికుమార్, భవాని, మధు, అస్లాం, రాజగోపాల్, వెంకటేశ్వర్లు, నాగరాజు, ప్రభాకర్, డేవిడ్, గోపాల్‌రెడ్డి, ముత్తు, ఆదినారాయణ, వెంకటేష్, శివప్రసాద్, శ్రీనివాసులు, కురుమూర్తి, బుల్లెట్ హరి, రాజశేఖర్, రమేష్, హైదర్, మహబూబ్, మల్లికార్జునరెడ్డి, వెంకటేష్, శేఖర్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, సత్యనారాయణరెడ్డి, కెప్టెన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT 1/702, BEHIND BHARAT PETROL PUMP, GUNTUR, A.P - 522001.PRINTED AT VSAR PUBLICATIONS178/1, ANJANEYA VAGU, KOTHAPETA,VIJAYAWADA (URBAN), N T R, A.P -520001. RNI NO : APTEL/26/A7632. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

## కౌశలం పథకం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు



### నంద్యాలలో 17న ఉద్యోగ మేళా
### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

నంద్యాల, మహి న్యూస్, సెప్టెంబర్ 16 :- నిరుద్యోగ యువతకు నైపుణ్యానికి అనుగుణంగా ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కౌశలం పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా యువత ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. కౌశలం పథకం ద్వారా ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేలా నంద్యాల జిల్లా స్వర్ణగ్రామం ఉ స్వర్ణవార్డు శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ గురువారం ఉదయం 10.00 గంటలకు నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్‌ఎస్ హాల్‌లో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌశలం పథకంలో భాగంగా నిర్వహించే ఈ ఉద్యోగ మేళాలో డిక్సన్- పద్జెట్ ఎలక్ట్రానిక్స్ - జెసార్ హెచ్‌ఆర్ సర్వీసెస్ సంస్థలో ల్యాప్‌టాప్ అసెంబ్లీ అండ్ ప్రొడక్షన్ అసోసియేట్ ఉద్యోగాలకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఏదైనా డిగ్రీ, బీ.ఈ., డిప్లొమా, ఐటిఐ (పాస్/ఫెయిల్) విద్యార్హతలు కలిగి, 19 నుంచి 32 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు రెస్యూమ్/సీవీ, విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు వెంట తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా kaushalam.ap.gov.in వెబ్‌సైట్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. కౌశలం పథకం ద్వారా యువతలోని నైపుణ్యాలను గుర్తించి, వాటికి అనుగుణంగా ఉద్యోగ అవకాశాలతో అనుసంధానం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. నిరుద్యోగ యువత తమ అర్హతలు, నైపుణ్యాలకు తగిన ఉద్యోగ అవకాశాలను పొందేందుకు కౌశలం వేదికను వినియోగించుకోవాలని, ఉద్యోగ మేళాకు అధిక సంఖ్యలో హాజరై అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కోరారు.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

శ్రీశైలం, మహి న్యూస్, సెప్టెంబర్ 16 : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (16.09.2026) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు

శ్రీశైలం, మహి న్యూస్, సెప్టెంబర్ 16 : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (16.09.2026) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశ్వరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

## కర్నూలులో ఎన్‌డిపిపిఎస్ డిజిగ్నేటెడ్ గోడౌన్ నిర్మాణం పూర్తి

### రూ.30 లక్షల వ్యయంతో 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం
### స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల భద్రపరిచేందుకు ప్రత్యేక ఏర్పాట్లు
### త్వరలో జిల్లా జడ్జికి అప్పగించే ప్రక్రియ



కర్నూలు, సెప్టెంబర్ 16: (మహి న్యూస్): వివిధ కేసుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలను నిబంధనల మేరకు సురక్షితంగా భద్రపరిచేందుకు కర్నూలు ఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో నిర్మించిన నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డిపిపిఎస్) డిజిగ్నేటెడ్ గోడౌన్ భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఎన్‌డిపిపిఎస్ గోడౌన్ భవన నిర్మాణం, తదుపరి చేపట్టాల్సిన చర్యలపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో భవన నిర్మాణ పనుల పురోగతి, తదుపరి చర్యలపై సమీక్షించారు. కర్నూలు ఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో 6 సెంట్ల స్థలంలో సుమారు 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ప్రత్యేక గోడౌన్‌ను నిర్మించినట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో సుమారు రూ.30 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలను నిర్ణీత విధానాలు, భద్రతా ప్రమాణాలు, న్యాయపరమైన మార్గదర్శకాలకు అనుగుణంగా భద్రపరిచేందుకు గోడౌన్‌లో అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు నిర్మాణం పూర్తయిన ఎన్‌డిపిపిఎస్ డిజిగ్నేటెడ్ గోడౌన్‌ను ఒకటి, రెండు రోజుల్లో జిల్లా జడ్జికి అప్పగించే ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్రంలోని నాలుగు జిల్లాల్లో ఇప్పటికే డిజిగ్నేటెడ్ గోడౌన్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయని, వాటిలో కర్నూలు జిల్లా కూడా ఉందని అధికారులు తెలిపారు. నిర్దేశిత సమయంలో నిర్మాణ పనులు పూర్తి చేసిన సంబంధిత అధికారులను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ అభినందించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్అండ్‌బీ ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు కేసులతో న్యాయవ్యవస్థపై భారం పెరుగుతోంది

### కొందరు పోలీసుల తీరుపై కాంగ్రెస్ మహిళా విభాగం
### జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత విమర్శలు



కర్నూలు, సెప్టెంబర్ 16: (మహి న్యూస్): తప్పుడు కేసులు, తప్పుడు పత్రాలతో న్యాయస్థానాలను ఆశ్రయించడం వల్ల న్యాయవ్యవస్థపై భారం పెరుగుతోందని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మీసాల సుమలత అన్నారు. బుధవారం కర్నూలు కోర్టు వెలుపల విలేకరులతో ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని, వాటికి సంబంధించిన పత్రాలతో కొందరు న్యాయవాదులు న్యాయస్థానాల్లో వాదనలు వినిపిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇలాంటి పరిణామాలు న్యాయవ్యవస్థపై అదనపు భారాన్ని పెంచుతున్నాయని పేర్కొన్నారు. కుటుంబ, వ్యక్తిగత ఘర్షణలకు సంబంధించిన కొన్ని ఘటనల్లో పోలీసులు ఒకవైపు ప్రభావం ఉన్న వ్యక్తులపై చర్యలు తీసుకోకుండా, మరోవైపు దాడికి గురైన వారిపైనే కేసులు నమోదు చేస్తున్నారని సుమలత ఆరోపించారు. కొన్ని పోలీస్ స్టేషన్లలో పోలీసులు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. న్యాయం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించే ప్రజలకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉండాలని, తప్పుడు కేసులు, వివాదాస్పద పత్రాలతో న్యాయ ప్రక్రియను ప్రభావితం చేసే ప్రయత్నాలను అరికట్టాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు.

# సీసీటీవీ ఆధారంగా చోరీ కేసుల ఛేదన

### మహిళా నిందితురాలి అరెస్ట్..
### 30 తులాల బంగారం స్వాధీనం





కర్నూలు, సెప్టెంబర్ 16: (మహి న్యూస్): రద్దీగా ఉండే ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని మహిళల హ్యాండ్ బ్యాగుల నుంచి బంగారు ఆభరణాలు, పర్సులు చోరీ చేస్తున్న మహిళా నిందితురాలిని కర్నూలు పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె వద్ద నుంచి మొత్తం 30 తులాల బంగారు ఆభరణాలను పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. కర్నూలు జిల్లా పోలీస్ కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ కేసు వివరాలను వెల్లడించారు.

#### నాలుగు చోరీ కేసులు ఛేదన

మంత్రాలయంలో జరిగిన శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని ఆసరాగా చేసుకుని ఓ మహిళ హ్యాండ్ బ్యాగ్ నుంచి సుమారు 24 తులాల బంగారు



ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఈ ఘటనపై ఫిర్యాదు అందడంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆరాధనోత్సవాల సమయంలో మంత్రాలయానికి రోజుకు సుమారు 50 వేల నుంచి లక్ష మంది వరకు భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో కేసును పోలీసులు ప్రత్యేకంగా తీసుకున్నారు. చోరీ ఎక్కడ, ఎప్పుడు జరిగిందనే దానిపై స్పష్టమైన ఆధారాలు లేకపోవడంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితురాలు ప్రయాణించిన మార్గం, ఆమె కదలికలను పరిశీలించడంతో పాటు మంత్రాలయం మఠం పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. క్రైమ్ పాయింట్ ఆఫ్ వ్యూ నుంచి ఏర్పాటు చేసిన అదనపు సీసీటీవీ కెమెరాల ఫుటేజీలు కీలక ఆధారాలుగా మారాయి. ఫుటేజీల ఆధారంగా అనుమానితురాలిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. విచారణలో బస్టాండ్, బస్సులు తదితర రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికులకు తెలియకుండా హ్యాండ్ బ్యాగుల నుంచి పర్సులు, బంగారు ఆభరణాలు చోరీ చేసిన మరో మూడు ఘటనల్లోనూ ఆమె ప్రమేయం ఉన్నట్లు తేలింది. దీంతో కర్నూలు త్రీ టౌన్, ఫోర్త్ టౌన్, మంత్రాలయం, పొన్యం పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన నాలుగు చోరీ కేసులను పోలీసులు ఛేదించారు.

#### ఒక్కగ్రాము కూడా తగ్గకుండా రికవరీ

నాలుగు కేసుల్లో చోరీకి గురైన బంగారు ఆభరణాల్లో మొత్తం 30 తులాల బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. బాధితురాలి భర్త టీటీడీలో ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

#### సీసీటీవీలతో నిందితురాలి గుర్తింపు

కేసుల ఛేదనలో సీసీటీవీ కెమెరాలు కీలక ఆధారాలుగా నిలిచాయని ఎస్పీ తెలిపారు. ప్రైవేట్ సంస్థలు, వ్యాపారులు, ఉత్సవాల నిర్వాహకులు తమ ప్రాంగణాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రద్దీ ప్రదేశాల్లో ప్రజలు తమ బ్యాగులు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

#### పోలీసు బృందాలకు రివార్డులు

చోరీకి గురైన బంగారు ఆభరణాలను ఒక్క గ్రాము కూడా తగ్గకుండా పూర్తిగా రికవరీ చేసిన పోలీసు బృందాలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు. ఈ కేసుల ఛేదనలో కర్నూలు త్రీ టౌన్ ఎస్ఐ బాల నరసింహులు, హెచ్‌సీలు బి. శ్రీనివాసులు, నాగరాజు, పీసీలు శేఖర్, కృష్ణ, పరమేశ్వరుడు, వీరబాబు తదితరులు కీలకంగా పనిచేశారు. మీడియా సమావేశంలో కర్నూలు డీఎస్పీ కె.వి. రాఘవేంద్ర, త్రీ టౌన్ సీఐ శేషయ్య, ఫోర్త్ టౌన్ సీఐ విక్రమ్ సింహ పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు

### రీచ్‌లు, స్టాక్ పాయింట్లపై నిరంతర నిఘా
### నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
### జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు, సెప్టెంబర్ 16: (మహి న్యూస్): జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా, అధిక ధరలకు విక్రయించడాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్లను తరచూ తనిఖీ చేస్తూ అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా






స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు, ఆదోని, పత్తికొండ ఆర్డీఓలు, గనుల శాఖ డీడీకి పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మాన్సూన్ నిషేధం కారణంగా ఇసుక రీచ్‌లలో తవ్వకాలు నిలిపివేసిన నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా రీచ్‌లలోకి ప్రవేశించి తవ్వకాలు చేపడుతున్నారా అనే అంశంపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. అక్రమ మైనింగ్, అక్రమ రవాణా, అధిక ధరలకు విక్రయించే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుక వినియోగదారుల నుంచి క్రమం తప్పకుండా అభిప్రాయాలను సేకరించి, ఇసుక సరఫరాపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెరిగేలా చర్యలు చేపట్టాలని గనుల శాఖ డీడీని ఆదేశించారు.

#### 80 వాహనాలు సీజ్

గనుల శాఖ డీడీ నాగిని జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఏప్రిల్ 2026 నుంచి ఇప్పటివరకు అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడిన 80 వాహనాలను సీజ్ చేసి రూ.18,45,360 జరిమానా ప్రభుత్వానికి వసూలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం ఐదు ఇసుక రీచ్‌లు అందుబాటులో ఉండగా, మే 31 వరకు వాటి ద్వారా ఇసుక తవ్వకాలు నిర్వహించినట్లు తెలిపారు. మాన్సూన్ నిషేధం నేపథ్యంలో ప్రస్తుతం తవ్వకాలు నిలిపివేసినట్లు వివరించారు. కౌతాళం మండలంలోని మరలి-2, నదిచాగి, గుడికంబాలి రీచ్‌ల కాంట్రాక్ట్ గడువు జూన్ 24తో ముగిసిందని తెలిపారు. మాన్సూన్ నిషేధాన్ని దృష్టిలో ఉంచుకుని ముందుగానే ఇసుకను వెలికితీసి స్టాక్ యార్డులకు తరలించినట్లు చెప్పారు. అక్టోబర్ 15 తర్వాత నందవరం మండలంలోని నాగలదిన్నె, గంగవరం-జోహరాపురం రీచ్‌లలో తవ్వకాలు తిరిగి ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

#### 87,531 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ

వర్షాకాలంలో సాధారణ, భారీ వినియోగదారుల ఇసుక అవసరాలను తీర్చేందుకు గంగవరం, నాగలదిన్నె, మరలి, గుడికంబాలి, నదిచాగి ప్రాంతాల్లో ఐదు మాన్సూన్ స్టాక్ యార్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ స్టాక్ యార్డుల్లో మొత్తం 2,13,170 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ చేయగా, జూన్ 1 నుంచి సెప్టెంబర్ 15 వరకు 1,25,639 మెట్రిక్ టన్నుల ఇసుకను వినియోగదారులకు సరఫరా చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం ఐదు స్టాక్ యార్డుల్లో కలిపి 87,531 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు.

#### కొత్తగా రెండు రీచ్‌ల గుర్తింపు

మే 31 వరకు జిల్లాలో ఈర్లదిన్నె-3, పల్లెదొడ్డి-3, ముడుమాల-3, కే.సి. సింగవరం-3, కొత్తకోట-3 ప్రాంతాల్లో ఐదు డిసిల్టేషన్ పాయింట్లు నిర్వహించినట్లు తెలిపారు. వీటి ద్వారా కేటాయించిన 7,31,925 మెట్రిక్ టన్నుల ఇసుకలో 7,31,466 మెట్రిక్ టన్నుల ఇసుకను సరఫరా చేసినట్లు వివరించారు. అలాగే 12.70 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులోకి తీసుకురావడానికి లైన్ శాఖల తనిఖీల అనంతరం రెండు కొత్త రీచ్‌లను ఎంపిక చేసినట్లు తెలిపారు. సి. బెళగల్ మండలంలోని పల్లెదొడ్డి, ఈర్లదిన్నె, ముడుమాల గ్రామాల పరిధిలో 28 హెక్టార్ల విస్తీర్ణంలో, 1.5 మీటర్ల లోతులో సుమారు 6,30,000 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నట్లు గుర్తించారు. అలాగే కే.సి. సింగవరం, కొత్తకోట గ్రామాల పరిధిలో 28 హెక్టార్ల విస్తీర్ణంలో 6,40,800 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నట్లు గుర్తించినట్లు గనుల శాఖ డీడీ వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆదోని ఆర్డీఓ అరుణ దేవి, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, గనుల శాఖ డీడీ నాగిని, డీటీసీ శాంతకుమారి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు స్వచ్ఛతా హి సేవ

### ప్రజల భాగస్వామ్యంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు
### ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా విస్తృత అవగాహన
### జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు, సెప్టెంబర్ 16: (మహి న్యూస్): సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెలరోజుల పాటు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి జిల్లాను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం విజయవాడ నుంచి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ సునీల్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లో స్వచ్ఛతపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

#### తేదీల వారీగా కార్యక్రమాలు

సెప్టెంబర్ 17, 18: విద్యార్థులు, యువతలో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. సెప్టెంబర్ 17 సాయంత్రం ప్రతి ఇంటిని శుభ్రం చేసుకుని దీపాలు వెలిగించేలా ప్రజలను ప్రోత్సహించాలి.

సెప్టెంబర్ 19, 20: శుభ్రత అవసరమైన ప్రాంతాలను గుర్తించి పేరుకుపోయిన చెత్తను తొలగించాలి.



సెప్టెంబర్ 21, 22: ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

సెప్టెంబర్ 23, 24: బహిరంగ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను గుర్తించి శుభ్రం చేయాలి.

సెప్టెంబర్ 25, 26: స్వచ్ఛతపై క్రీడా కార్యక్రమాలు నిర్వహించాలి.

సెప్టెంబర్ 27: యాత్రా స్థలాలు, పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలి.

సెప్టెంబర్ 30: పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన పరికరాలను పంపిణీ చేయాలి.

అక్టోబర్ 1: 'ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్' కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రమదానం నిర్వహించాలి.

అక్టోబర్ 2: గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛ భారత్ దివస్ నిర్వహించడంతో పాటు ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేయాలి.

పట్టణాలు, నగరాల్లో పెద్ద మొత్తంలో చెత్త ఉత్పత్తి చేసే వాణిజ్య సంస్థలపై ప్రత్యేక దృష్టి సారించి, తడి చెత్తను కంపోస్ట్‌గా మార్చేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. రెడ్ స్పాట్లు, ఎల్లో స్పాట్లను గుర్తించి వాటిని శుభ్రం చేయాలని



సూచించారు. చెత్త వేరు చేయడం, పునర్వినియోగం, వ్యర్థాలతో సంపద సృష్టించడం వంటి అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డీఆర్వో వెంకటనారాయణమ్మ, కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, డీపీఓ భాస్కర్, అదనపు కమిషనర్ కృష్ణ, డీఈఓ సుధాకర్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## నిమజ్జన మార్గాలు, సున్నిత ప్రాంతాలు, ఘాట్ల వద్ద భద్రతా ఏర్పాట్ల తనిఖీ

### ఎమ్మిగనూరులో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై ఎస్పీ క్షేత్రస్థాయి పరిశీలన

కర్నూలు, సెప్టెంబర్ 16: (మహి న్యూస్): ఎమ్మిగనూరు పట్టణంలో వినాయక నిమజ్జన మహోత్సవాలను పురస్కరించుకుని చేపట్టిన భద్రతా ఏర్పాట్లను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎల్ఎల్‌సీ కాలువ వద్ద వినాయక నిమజ్జనం కోసం చేపట్టిన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. నిమజ్జన ఊరేగింపు సాగే ప్రధాన మార్గాలు, సున్నిత ప్రాంతాలు, నిమజ్జన ఘాట్ల వద్ద పోలీసు బందోబస్తును పరిశీలించిన ఎస్పీ.. భద్రతా చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పకడ్బందీ





భద్రతా చర్యలు చేపట్టాలని, ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఊరేగింపు మార్గాల్లో సీసీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా కొనసాగించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ పరిశీలనలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, డీఎస్పీ ఉపేంద్ర బాబు, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యోగివేమన వర్సిటీలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

### ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డితో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి



కడప జిల్లా మహి న్యూస్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కడప యోగివేమన విశ్వవిద్యాలయంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమలాపురం నియోజకవర్గ శాసనసభ్యుడు పుత్త చైతన్య రెడ్డితో కలిసి కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదిపిరాళ్ల



భూపేష్ సుబ్బరామిరెడ్డి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, విద్యార్థులు, నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో వినాయక చవితి వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమంలో తెలుగునాడు విద్యార్థి సమాఖ్య, తెలుగు యువత నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సుజాతకు సన్మానం




రాయచోటి, మహిన్యూస్ సెప్టెంబరు 16 : రామాపురం మండల పరిధిలోని బీసీకాలనీలోని ఎంపీపీ పాఠశాలలో పనిచేస్తున్న పులుపుతూరి సుజాతను మండల విద్యాశాఖ అధికారులు రామకృష్ణుడు, జయచంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుష్రతి నాయక్ ఘనంగా సన్మానించారు. విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకున్న వారికి పాఠశాల పట్ల మరింత బాధ్యత పెరుగుతుందని తెలిపాడు. మరొక మండల విద్యాశాఖ అధికారి జయచంద్ర మాట్లాడుతూ ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు నిరంతర శ్రమ, పట్టుదల వల్ల ఈ అవార్డు దక్కిందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్స్రతి నాయక్ మాట్లాడుతూ మా పాఠశాలకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం నాకు ఎంతో గర్వకారణంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ యు ఎస్ రామచంద్ర మాట్లాడుతూ గ్రామంలో గల ప్రైవేటు పాఠశాలకు వెళ్లే విద్యార్థులను కూడా ఈ 2027 అకాడమిక్ సంవత్సరానికి ఈ పాఠశాలలో చేర్పవలసిందిగా తల్లిదండ్రుల కమిటీకి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్టీయు నాయకులు గోపి, మధుసూదన్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 19న కడపలో 5కే రెడ్ రన్

### హెచ్ఐవీ, ఎయిడ్స్, లైంగిక వ్యాధులపై అవగాహన కోసం నిర్వహణ




కడప జిల్లా, మహి న్యూస్ తేదీ: 16-09-2026: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్, లైంగిక వ్యాధులపై యువతలో అవగాహన కల్పించేందుకు 5కే రెడ్ రన్ నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 19న ఉదయం 5.30 గంటలకు కడప నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ నుంచి 5కే రెడ్ రన్ ప్రారంభమై జీహెచ్ఎం కళాశాల మైదానం వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు చెందిన 17 నుంచి 25 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు పాల్గొననున్నారు. రెడ్ రన్‌లో పాల్గొనే యువకులకు మొదటి బహుమతిగా రూ.10,000, రెండో బహుమతిగా రూ.7,000 అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఎంపికైన విజేతలను సెప్టెంబర్ 29న నిర్వహించే కార్యక్రమంలో సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ అధికారుల ద్వారా గూగుల్ ఫారం లింక్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వైవీయూ డాక్టర్ సుబ్బయ్య (9493372743), డాక్టర్ పి. నాగరాజు (9052038569), జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సంబంధిత అధికారులు, పి.వి. ప్రసాద్ (9995550368)ను సంప్రదించాలని కోరారు.

## జిల్లాలో పరిశ్రమల స్థాపనను మరింతగా ప్రోత్సహించేలా పెట్టుబడిదారులకు అవసరమైన సహకారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు.



కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 16: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి బుధవారం కలెక్టరేట్ లోని ఇన్వెస్ట్ కడప బ్లాక్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా బ్లాక్‌లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, పెట్టుబడిదారులకు అందిస్తున్న సేవలు, వివిధ పారిశ్రామిక ప్రతిపాదనల పురోగతిని ఆయన పరిశీలించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణాన్ని కల్పించడంతో పాటు, పెట్టుబడిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ అనుమతులు, శాఖల సమన్వయంతో అందుతున్న సేవలపై



కలెక్టర్ సంబంధిత అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పెట్టుబడిదారులను మరింతగా ప్రోత్సహించేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసి, స్థానికంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ కడప ద్వారా జిల్లాకు మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు చేపడుతున్న చర్యలను మరింత విస్తృతం చేయాలని కలెక్టర్ సూచించారు. పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకాలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై సమగ్ర సమాచారం అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్ ఇర్విన్, ఇన్వెస్ట్ కడప సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హోటళ్లు, రెస్టారెంట్లలో తప్పనిసరి సర్వీస్ ఛార్జీ వసూలు చేయరాదు..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వినియోగదారుల ఇష్ట ప్రకారమే చెల్లింపు ఉండాలి



కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 16: హోటళ్లు, రెస్టారెంట్లు, కేఫ్‌లు తదితర సంస్థల్లో వినియోగదారుల నుంచి తప్పనిసరిగా సర్వీస్ ఛార్జీ వసూలు చేయరాదని.. వినియోగదారుల హక్కులను కాపాడేందుకు కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ జారీ చేసిన నిబంధనలను సంబంధిత సంస్థలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సూచించారు. 2022 జూలై 4న కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ హోటళ్లు, రెస్టారెంట్లలో సర్వీస్ ఛార్జీ వసూలుకు సంబంధించి స్పష్టమైన నిబంధనలు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. సర్వీస్ ఛార్జీకి సంబంధించిన నిబంధనలపై హోటళ్లు, రెస్టారెంట్లు, కేఫ్‌ల నిర్వాహకులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను కేంద్రం కోరిందని కలెక్టర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తే తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. వినియోగదారులపై అనవసరమైన రుసుములు వేయకుండా, బిల్లింగ్‌లో పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు. హోటళ్లు, రెస్టారెంట్లు తమ బిల్లుల్లో సర్వీస్ ఛార్జీని ముందుగానే కలిపి వసూలు చేయరాదని తెలిపారు. వినియోగదారుడు స్వచ్ఛందంగా చెల్లిస్తే తప్ప, సర్వీస్ ఛార్జీని తప్పనిసరి చేయకూడదన్నారు. సర్వీస్ ఛార్జీ పేరుతో కాకుండా ఇతర పేర్లతో వసూలు చేసినా, అది సర్వీస్ ఛార్జీ కిందకే వస్తుందని తెలిపారు. సర్వీస్ ఛార్జీ చెల్లించలేదనే కారణంతో వినియోగదారుడిని హోటల్ లేదా రెస్టారెంట్‌లోకి అనుమతించకుండా ఉండటం, సేవలు అందించకపోవడం వంటి చర్యలకు పాల్పడరాదని స్పష్టం చేశారు. వినియోగదారుడు ఏ సేవకు ఎంత చెల్లించాలో బిల్లులో స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే సర్వీస్ ఛార్జీకి బదులుగా 'సిబ్బంది సంక్షేమ రుసుము', 'ఉద్యోగుల సంక్షేమ రుసుము', 'సర్వీస్ ఫీజు', 'హాస్పిటాలిటీ ఛార్జీ' వంటి పేర్లు పెట్టి తప్పనిసరిగా డబ్బు వసూలు చేసినా, దానిని సర్వీస్ ఛార్జీగానే పరిగణిస్తామని తెలిపారు. పేరు మార్చినంత మాత్రాన నిబంధనల నుంచి తప్పించుకునే అవకాశం లేదన్నారు. సర్వీస్ ఛార్జీని ఆహార బిల్లులో కలిపి, దానిపై వస్తు సేవల పన్ను విధించకూడదని కూడా నిబంధనల్లో స్పష్టం చేసినట్లు తెలిపారు. వినియోగదారులు తమకు ఇచ్చే బిల్లును జాగ్రత్తగా పరిశీలించాలని, అదనంగా ఏదైనా రుసుము వసూలు చేస్తున్నారా లేదా అన్నది గమనించాలని సూచించారు. వినియోగదారుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు నిబంధనలను పాటిస్తూ వినియోగదారులకు స్పష్టమైన బిల్లులు ఇవ్వాలని, ఎలాంటి బలవంతపు సర్వీస్ ఛార్జీ వసూలు చేయరాదని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు.

## పరిశుభ్రమైన జిల్లా మనందరి లక్ష్యం

## స్వచ్ఛతే సేవ!...

మదనపల్లె, మహి న్యూస్, సెప్టెంబర్ 16: స్వచ్ఛతే సేవ!...పరిశుభ్రమైన జిల్లా మనందరి లక్ష్యం కావాలి. జిల్లాలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు నిర్వహించనున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం మదనపల్లె కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక రూపొందించి, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలతో పాటు అన్ని గ్రామీణ ప్రాంతాల్లో వివిధ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### ఐదు ప్రధాన అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు

పరిశుభ్రత లక్ష్య ప్రాంతాల రూపాంతరం : చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రమైన ప్రాంతాలుగా తీర్చిదిద్దాలి.

స్వచ్ఛ పాఠశాల: పాఠశాలల్లో పరిశుభ్రత, పారిశుధ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి.

సఫాయి మిత్ర సురక్ష: పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్య పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

స్వచ్ఛత కోసం ప్రజల భాగస్వామ్యం: ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, వివిధ సంఘాలను భాగస్వామ్యం చేసి స్వచ్ఛత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి.

స్వచ్ఛతా సే సమృద్ధి -- వ్యర్థాల నుంచి సంపద: వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించడం, వాటి ద్వారా ఆర్థిక విలువను



సృష్టించడం, వ్యర్థాల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టాలి.

### సెప్టెంబర్ 17న ప్రజల భాగస్వామ్యంతో ప్రారంభం

ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 17 నుంచి నెల రోజుల పాటు వివిధ స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహించాలని, కార్యక్రమాల అమలును అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛతే సేవ.. పరిశుభ్రమైన జిల్లా మనందరి బాధ్యత అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ఈ సందర్భంగా 17న ప్రజలు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని, దీపం వెలిగించి స్వచ్ఛత కోసం సంకల్పం తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మదనపల్లె, బి కొత్తకోట, పుంగనూరు మున్సిపల్ కమిషనర్లు ప్రమీల, రమాదేవి మధుసూదన్ రెడ్డి, డిపిఓ రాధమ్మ, మున్సిపల్, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెలిగల్లు ప్రాజెక్ట్ కుడి కాలువపై రైతులకు అధికారిక హెచ్చరిక

### కాలువకు గండ్లు కొట్టడం, రంధ్రాలు చేయడం, నీటిని అనధికారికంగా మళ్లించడం నిషేధం

గాలివీడు:సెప్టెంబర్16(మహి న్యూస్ ): వెలిగల్లు ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా సాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు రైతులు పూర్తి సహకారం అందించాలని నీటిపారుదల శాఖ అధికారులు కోరారు. కాలువ గట్లకు నష్టం కలిగించడం, గండ్లు కొట్టడం, రంధ్రాలు చేయడం లేదా అనుమతి లేకుండా నీటిని మళ్లించడం వంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. రైతులు తమ పొలాలకు నీటిని మళ్లించుకునే క్రమంలో కాలువ గట్లను తవ్వడం, పైపులు ఏర్పాటు చేయడం, తాత్కాలిక అడ్డంకులు నిర్మించడం వంటి చర్యలకు పాల్పడకూడదని సూచించారు. ఇలాంటి చర్యల వల్ల కాలువ నిర్మాణానికి నష్టం కలగడంతో పాటు నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి దిగువ ప్రాంతాల రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు.

### భారీ యంత్రాలతో కాలువ గట్లపై పనులు వద్దు

కాలువ గట్లపై లేదా కాలువకు సమీపంలో జేసీబీలు, ట్రాక్టర్లు, ఇతర భారీ యంత్రాలతో పనులు చేపట్టేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. కాలువ గట్లను బలహీనపరిచే విధంగా మట్టి తవ్వకాలు, నిర్మాణ పనులు చేపట్టకూడదన్నారు.

సమస్య కనిపిస్తే అధికారులకు సమాచారం అందచేసి సహకరించాలని కోరారు.

కాలువలో గండి, లీకేజీ, గట్టు దెబ్బతినడం, నీటి ప్రవాహానికి అడ్డంకి లేదా అనధికారికంగా నీటిని మళ్లించడం వంటి ఘటనలు కనిపిస్తే రైతులు వెంటనే సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.



నీటి పంపిణీ విషయంలో రైతులు పరస్పరం సహకరించుకోవాలని, అధికారుల సూచనలు మరియు నీటి విడుదల షెడ్యూల్‌కు అనుగుణంగా సాగునీటిని వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు. సమస్యలు తలెత్తినప్పుడు స్వయంగా కాలువ నిర్మాణాన్ని మార్చకుండ అధికారులకు తెలియచేయండి అన్నార్ను

గాలివీడు:సెప్టెంబర్16(మహి న్యూస్ ):

### కాలువకు గండ్లు కొట్టడం, రంధ్రాలు చేయడం, నీటిని అనధికారికంగా మళ్లించడం నిషేధం

వెలిగల్లు ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా సాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు రైతులు పూర్తి సహకారం అందించాలని నీటిపారుదల శాఖ అధికారులు కోరారు. కాలువ గట్లకు నష్టం కలిగించడం, గండ్లు కొట్టడం, రంధ్రాలు చేయడం లేదా అనుమతి లేకుండా నీటిని మళ్లించడం వంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. రైతులు తమ పొలాలకు నీటిని మళ్లించుకునే క్రమంలో కాలువ గట్లను తవ్వడం, పైపులు ఏర్పాటు చేయడం, తాత్కాలిక అడ్డంకులు నిర్మించడం వంటి చర్యలకు పాల్పడకూడదని సూచించారు. ఇలాంటి చర్యల వల్ల కాలువ నిర్మాణానికి నష్టం కలగడంతో పాటు నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి దిగువ ప్రాంతాల రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు.

### భారీ యంత్రాలతో కాలువ గట్లపై పనులు వద్దు

కాలువ గట్లపై లేదా కాలువకు సమీపంలో జేసీబీలు, ట్రాక్టర్లు, ఇతర భారీ యంత్రాలతో పనులు చేపట్టేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. కాలువ గట్లను బలహీనపరిచే విధంగా మట్టి తవ్వకాలు, నిర్మాణ పనులు చేపట్టకూడదన్నారు. సమస్య కనిపిస్తే అధికారులకు సమాచారం అందచేసి సహకరించాలని కోరారు. కాలువలో గండి, లీకేజీ, గట్టు దెబ్బతినడం, నీటి ప్రవాహానికి అడ్డంకి లేదా అనధికారికంగా నీటిని మళ్లించడం వంటి ఘటనలు కనిపిస్తే రైతులు వెంటనే సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. నీటి పంపిణీ విషయంలో రైతులు పరస్పరం సహకరించుకోవాలని, అధికారుల సూచనలు మరియు నీటి విడుదల షెడ్యూల్‌కు అనుగుణంగా సాగునీటిని వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు. సమస్యలు తలెత్తినప్పుడు స్వయంగా కాలువ నిర్మాణాన్ని మార్చకుండ అధికారులకు తెలియచేయండి అన్నారు.

## పెద్దూదారులో పోలింగ్ కేంద్ర్రాల ఏర్పాటుపై అభ్యంతరం

### గాలివీడు పట్టణంలోకి 1, 2, 3 పోలింగ్ కేంద్రాలను మార్చాలని బీజేపీ నాయకుల విజ్ఞప్తి

గాలివీడు:సెప్టెంబర్16(మహి న్యూస్ ): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా గాలివీడు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ కార్యక్రమంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గాలివీడు పెద్దూరులోని ఉర్దూ పాఠశాలలో 1, 2, 3 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంపై బీజేపీ సీనియర్ నాయకులు రేవసూరు రాజకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు చిరసాని హరినాథ్‌రెడ్డి అధికారుల



దృష్టికి తీసుకెళ్లారు. మండల కేంద్రంలో దిబ్బల బడి, బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలతో పాటు చక్కవాండ్లపల్లె పాఠశాలలు అందుబాటులో ఉన్నప్పటికీ పెద్దూరు ఉర్దూ పాఠశాలలో మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం ఎందుకని వారు ప్రశ్నించారు. పెద్దూరులో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల గాలివీడు పట్టణ ప్రజలకు ఓటు వేసేందుకు దూరం పెరిగి, ఓటింగ్‌పై ఆసక్తి తగ్గే అవకాశం ఉందని నాయకులు పేర్కొన్నారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని గాలివీడులోని 1, 2, 3 పోలింగ్ కేంద్రాలను తిరిగి గాలివీడు పట్టణ పరిధిలోకి మార్చాలని ఎంపీడీవో దామోదర్‌రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు ఉల్లితుల ప్రసాద్, అంగడి శ్రీనివాసులు, కోశాధికారి సురేంద్ర, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పార్నపల్లి రమేష్, పసుపులేటి మణికుమార్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPA DIST, A.PPRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108APTEL/26/A5325.APTEL/26/A3560.APTEL/26/A7631.APTEL/26/A7632. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com